ప్రజాశక్తి

బుధవారం 9 ఏప్రిల్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

గ్యాస్ బండ

● ఏడాదికి రూ.39.71 కోట్ల భారం ● గృహ సిలిండర్ ధర రూ.50 పెంపు అమలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో నిత్యావసరాల ధరలు సామాన్యులకు భారంగా మారాయి. దీనికితోడు తాజాగా గృహ వినియోగ సిలిండర్ల ధరను రూ.50 పెంచి మరింత భారం మోపింది. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్‌పై కేంద్రం పెంచిన ధరలు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చాయి. కృష్ణాలో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.803 నుంచి రూ.853లకు, ఉజ్వల సిలిండర్‌ను రూ.503 నుంచి రూ.553కు పెంచి గ్యాస్ ఏజెన్సీలు విక్రయించాయి. ఒక్కో సిలిండర్‌పై రూ.50 చొప్పున కేంద్రం పెంచింది. కృష్ణా జిల్లాలో 6 లక్షల 14 వేల 423 మంది గృహ వినియోగదారులు, ఎన్‌టిఆర్ జిల్లాలో 7 లక్షల 9 వేల 346 మంది గృహ వినియోగదారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో రెండు జిల్లాల్లో కలిపి మొత్తం 13 లక్షల 23 వేల 726 మంది వినియోగదారులపైన భారం పడుతోంది. సగటున ఒక్కో వినియోగదారుడు రెండు నెలలకు ఒక సిలిండర్ వినియోగిస్తున్నాడు. అంటే ఏడాదికి ఆరు సిలిండర్లు వినియోగిస్తున్నట్లు లెక్క. దీంతో కృష్ణా జిల్లా వినియోగదారులపై సగటున నెలకు కోటీ 53 లక్షల 60 వేల 575 రూపాయల చొప్పున ఏడాదికి 18 కోట్ల 43 లక్షల 26 వేల 900 రూపాయల భారం పడుతుంది.



అలాగే ఎన్‌టిఆర్ జిల్లాలోని వినియోగదారులపై నెలకు కోటీ 77 లక్షల 33 వేల 650 రూపాయల చొప్పున చొప్పున ఏడాదికి 21 కోట్ల 28 లక్షల 03 వేల 800 భారం పడుతోంది. రెండు జిల్లాల్లోని వినియోగదారులపై ప్రతి నెలా సగటును 3 కోట్ల 30 లక్షల 94 వేల 225 రూపాయలు భారం పడుతోంది. అది ఏడాదికి లెక్కిస్తే 39 కోట్ల 71 లక్షల 30 వేల 700 రూపాయల భారం పడుతోంది.

ఉచిత సిలిండర్లు సగం మందికే

ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని ఎన్నికల్లో కూటమి నేతలు హామీ ఇచ్చారు. తెల్లరేషన్ కార్డు వారికి పూర్తి స్థాయిలో ఈ పథకం అందడం లేదు. మొదటి దశలో రాయితీని పరిశీలించినప్పుడు ఈ విషయం తేటతెల్లం అవుతోంది. కృష్ణాలోని 6.14 లక్షల సిలిండర్లలో మొదటి దశలో సెప్టెంబర్ 24 నుంచి మార్చి 31 వరకు 3,60,500 మందికి మాత్రమే రాయితీ గ్యాస్ సిలెండర్లు అందాయి. సిక్త్ స్టెప్ వ్యాలిడిటీని ప్రామాణికంగా తీసుకోవడంతో తెల్లరేషన్ కార్డుదారుల్లోనూ అనేక మందికి ఉచిత గ్యాస్ అందకుండా పోయింది.

గ్యాస్ భారాలపై సిపిఎం నిరసనలు

మోడీ, కూటమి నేతలపై ఆగ్రహం

ప్రజాశక్తి - విజయవాడ : గ్యాస్ భారాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతోపాటు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. వంట గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో పలుచోట్ల నిరసనలు ప్రదర్శనలు చేపట్టారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ బీసెంట్‌రోడ్డు, వన్‌టౌన్, కృష్ణాజిల్లా ఉయ్యూరు, బాపులపాడు మండలం బండారుగూడెంలో ధర్నాలు నిర్వహించారు. విజయవాడ బీసెంట్ రోడ్డు అన్నారీపార్కు సెంటర్‌లో నిర్వహించిన ధర్నాలో వంట గ్యాస్ భారం మహిళలకు ఉరితాడుగా మారిందని నినదిస్తూ మహిళలు గ్యాస్ సిలిండర్లను మెడకు బిగించుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. పెంచిన రూ.50 వంట గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలని, పెరుగుతున్న భారాలకు హద్దేలేదు... మోడీకి సిగ్గేలేదు... డౌన్‌డౌన్ మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాబూరావు మాట్లాడుతూ గ్యాస్, పెట్రో ధరలతోపాటు విద్యుత్ బిల్లులు, నిత్యావసర వస్తువుల ధరలు ఇలా ప్రతి ఒక్కటీ పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తంచేశారు. గ్యాస్ ధరలు తగ్గిస్తామని, సబ్సిడీ డబ్బులు వేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పిందని, కానీ దీపం పథకం కింద కోటి 50 లక్షల మంది ఉంటే కేవలం 40 లక్షల మందికి వర్తించడం లేదని అన్నారు. అందులో కూడా కొంత మందికి కూడా సబ్సిడీ డబ్బులు పడటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, జిల్లా నాయకులు బోయి సత్యబాబు, పి కృష్ణ, నగర నాయకులు టి ప్రవీణ్, బి చిన్నారావు, కోరాడ రమణ, టి చంద్రశేఖర్, వై.సుబ్బారావు పాల్గొన్నారు.

ఉయ్యూరులో నిరసన తెలుపుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, నాయకులు మాదల తదితరులు

పాస్‌పోర్టు కార్యాలయంలో మరిన్ని సేవలు

కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్‌సింగ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తున్నామని కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ చెప్పారు. పూర్తిస్థాయిలో ఆధునీకరించిన విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాన్ని (పాస్‌పోర్టుల ముద్రణ, జారీ ప్రక్రియ), సిటిజన్ సెంట్రిక్ పాస్‌పోర్టు (కాంప్లెక్స్ కేసెస్ డెస్క్) పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని కేంద్ర మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కీర్తివర్ధన్ సింగ్ మాట్లాడుతూ ఆధునీకరించిన పాస్‌పోర్ట్ కేంద్రంలో పాస్‌పోర్టు ప్రింటింగ్, ఇతర అన్ని రకాల సేవలు అందిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, బోండా ఉమ, గద్దె రామ్మోహన్, కార్యాలయ అధికారి శివహర్ష తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి కీర్తి వర్ధన్‌సింగ్

పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

కలెక్టర్‌కు మల్లాది విష్ణు విజ్ఞప్తి

ప్రజాశక్తి - విజయవాడ : ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు జిల్లా కలెక్టర్ లక్ష్మీశను కోరారు. ఈ మేరకు రైతులతో కలిసి మంగళవారం ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటి వరకు మండిన ఎండలతో ఇబ్బంది పడిన అన్నదాతలు, అనుకోకుండా కురుస్తున్న వర్షాల కారణంగా తడిసిన ధాన్యంతో ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లారు. దీంతో తక్కువ ధరకు మధ్యవర్తులకు విక్రయించి నష్టపోతున్నారని వెల్లడించారు. కనుక కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చే రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని తేమతో సంబంధం లేకుండా మద్దతు ధరపై పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కోరారు.

పంటలకు వర్షం దెబ్బ

ఆదుకోవాలని రైతు సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - గంపలగూడెం, రెడ్డిగూడెం, ఎ.కొండూరు, జి.కొండూరు, విజయవాడ : అకాల వర్షం, ఈదురు గాలులకు పలు పంటలకు నష్టం వాటిల్లింది. మామిడి, బొప్పాయి, మొక్కజొన్న, మునగ పంటలు దెబ్బతిన్నాయి. అంతంతమాత్రంగా కాసిన మామిడికాయలు నేర రాలిపోయాయి. పంట చేతికందే తరుణంలో బొప్పాయి చెట్లు పూర్తిగా విరిగి పడిపోయాయి. కండెలు వచ్చి గింజలు తయారవుతున్న దశలో మొక్కజొన్న రైతులు దెబ్బతిన్నారు. ఏ కొండూరు మండలంలో బొప్పాయి 100 ఎకరాల్లో, మొక్కజొన్న 2400 ఎకరాల్లో, గంపలగూడెం మండలంలో సుమారు 5 వేల ఎకరాల్లో మామిడి సాగుచేస్తున్నారు. బొప్పాయి సాగుకు ఎకరానికి రూ.1.20 లక్షల నుండి రూ.1.50 లక్షల వరకు, మొక్కజొన్నకు ఎకరానికి రూ.50 వేల వరకు, మామిడికి ఎకరానికి రూ.70 వేల నుండి రూ.80 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. గంపలగూడెం, జి.కొండూరు మండలాల్లో మొక్కజొన్న పంట నేలకొరిగింది. గంపలగూడెం మండలం కనుమూరు, అనుములంక, వినగడప, కొత్తపల్లి, గంపలగూడెం, మేడూరు, చింతల నర్వ, అన్నవరం, ఊటుకూరు, నెమలి తదితర గ్రామాల్లో సుమారు 600 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు. పంట చివరి దశలో వచ్చిన వర్షం, ఈదురుగాలుల కారణంగా మొక్కజొన్నకు నష్టం వాటిల్లింది. అగ్రికల్చర్ ఎఒ బి. సాయిశ్రీ, హార్టికల్చర్ ఏవో సోహైల్ అహ్మద్ మాట్లాడుతూ పంటలు దెబ్బతిన్న గ్రామాల్లో అంచనాలు తయారు చేసి జిల్లా అధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు. విజయవాడ గురునానక్ నగర్ శ్రీ కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి భారీ వక్షం నేలకొరిగింది. అది విద్యుత్ స్తంభాలపై పడటంతో స్థానికులు విజయవాడ నగరపాలక సంస్థ, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. విఎంసి ఉద్యానవనం సిబ్బంది ఆ వక్షాన్ని తొలగించారు. అనంతరం విద్యుత్ స్తంభానికి మరమ్మతులు చేసి సరఫరాను పునరుద్ధరించారు. వెంటనే స్పందించిన విఎంసి ఉద్యానవన సూపర్‌వైజర్ బాబు, విద్యుత్ శాఖ రింగ్‌రోడ్ అసిస్టెంట్ ఇంజినీర్ ఫణీంద్రలను, వారి సిబ్బందిని స్థానికులు అభినందించారు.

ఎ.కొండూరు మండలంలో దెబ్బతిన్న బొప్పాయి చెట్లు

గంపలగూడెం మండలంలో నేలకొరిగిన మొక్కజొన్న

నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలి
రైతు సంఘం నాయకులు డిమాండ్

వర్షం, ఈదురుగాలుల కారణంగా నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు చెరుకు వీరారెడ్డి, ఎం.మాధవరెడ్డి డిమాండ్ చేశారు. గంపలగూడెం, రెడ్డిగూడెం మండలాల్లో సోమవారం రాత్రి అకాల వర్షం, గాలులకు దెబ్బతిన్న మామిడి తోటలను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరాకు సుమారు రూ.30 వేల నుండి రూ.40 వేల వరకు పెట్టుబడి పెట్టిన మామిడి రైతులు గాలివానలకు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, బాబు, రవికాంత్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. రెడ్డిగూడెం మండలంలో దెబ్బతిన్న పంటలను మంగళవారం వైసిపి మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, మైలవరం నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షుడు ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి పరిశీలించారు. బాధిత రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చాట్ల రాబర్ట్, గుడిసె ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

గంపలగూడెం మండలంలో నేలరాలిన మామిడిని పరిశీలిస్తున్న రైతు సంఘం నేతలు వెంకటరెడ్డి, వీరారెడ్డి తదితరులు

రెడ్డిగూడెంలో నేలరాలిన మామిడిని పరిశీలిస్తున్న రైతు సంఘం నేతలు మాధవరెడ్డి, కృష్ణారెడ్డి

సహకార స్ఫూర్తిపై ప్రత్యేక కార్యక్రమాలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఏడాదంతా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం 4వ జిల్లా సహకార అభివద్ధి కమిటీ (డీసీడీసీ) సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీసీఎంఎస్ పాత్రపై జిల్లాస్థాయిలో వర్క్‌షాప్ నిర్వహించాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.NO.733 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager ...Plaintiff

AND

Sri Venkata Satya Kumar Uppuluri, S/o. Anjanayulu, aged about 53 years, Occ . Business, R/o 409,Swetha Residency, Jagga Reddy Street, Near Chaitanyya school, Nunna, Vijayawada-521212. ...Defendant

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.1,24,837.14Ps. (Rupees One Lakh Twenty Four Thousand Eight Hundred Thirty Seven and Fourteen Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 15-04-2025 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh, Hyderabad-500 036

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.NO.3788 OF 2023

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager (Law) **...Plaintiff**

AND

Sri U. Rajasekhar Reddy, S/o. Konda Reddy, aged about 35 years, Occ: Business, Idea Post Paid Agency, Lakshmi Chenna Kesava Communications, R/o. D.No.43-80-17, Krishna Hotel Center New Ajith Singh Nagar, Vijawada (Urban), Azitnagar, Krishna, Andhra Pradesh-520015 **...Defendant**

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.2,49,261.72Ps. (Rupees Two Lakh Forty Nine Thousand Two Hundred Sixty One and Seventy Two Paise only) together with subsequent interest @2.95% per month compounded monthly and service charges from date of suit till realization and costs and the same stands posted to 29-04-2025 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.ided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh,
Hyderabad-500 036

CHANGE OF NAME

I, KALAPALA AMBETHKAR S/o. PRASADA RAO (old name) Resident of D.No.52-1-39, Kalapala vari street, Gunadala, Vijayawada, NTR District, Andhra Pradesh-520004. My Name has been changed to **KALAPALA AMBEDKAR W/o. PRASADA RAO (New name)**. Hereafter my name is known as **KALAPALA AMBEDKAR W/o. PRASADA RAO.**

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT:HYDERABAD
O.S.NO.2572 OF 2021

Between:
Union Bank of India, (erstwhile Andhra Bank merged in UBI) Credit Card Division, Koti, Hyderabad, represented by the Manager (Law) **...Plaintiff**

AND

Smt. Maddula Kavitha, D6/o.Sri M. Venkateswara Rao, aged about 36 years, Occ: Self employed, R/o. D.No.20-6-98, Near Royal Towers, 3rd Line, Ramalingeswarapeta, Vijayawada, Krishna District, 520003, AP. **...Defendant**

The plaintiff filed the above numbered suit against you, for recovery of Rs.3,62,423.83Ps (Rupees Three lakhs sixty two thousand four hundred and twenty three and paise eighty three only) with subsequent interest @ 2.95% per month compounded monthly and service charges from date of suit till realisation and costs and the same stands posted to 24-04-2025 for your appearance in person or through duly appointed Advocate at 10-30A.M and if you fail to so appear, the plaintiff will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)

Sd/- (S.VIKRAMADITYA BABU)
Counsel for the Plaintiff
H.No.16-11-16/T/5,
West Prasanthnagar Colony,
Moosarambagh,
Hyderabad-500 036

మహారాజశ్రీ విజయవాడ 14వ అదనపు జిల్లా కోర్టులో
జి.డబ్ల్యు.ఓ.పి. నెం. 17/2025

Between :
Niraja Injam .... Petitioner
AND
NIL .... Respondents

పై నెంబరు పిటీషన్ నందు పిటీషనర్ వారి మైనర్ కుమారులైన 1) సాయి హర్ష యింజం 2) యింజం జయ అభినయ్‌లకు గల 2/3వ వంతు వాటా స్థిరాస్తి అమ్మకము గురించి మైనర్ గార్డియన్‌గా వ్యవహరించి విక్రయించుటకు గాను కోర్టువారి అనుమతి కోరుతూ పిటీషన్ దాఖలు చేసినారు. సదరు పిటీషన్‌పై ఎవరికైననూ, ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ది. 30-4-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై అభ్యంతరములు తెలుప కోరటమైనది. లేనియెడల ఏ విధమైన అభ్యంతరములు లేవని భావించి తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడును.

షెడ్యూలు :

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ వన్‌టౌన్, మహంతిపురం, అప్పలస్వామి వీధి, మున్సిపల్ వార్డు నెం.9, రెవెన్యూ వార్డు నెం.4, బ్లాక్ నెం.1, యన్.టి.యస్.నెం. 11/బి, అసెస్మెంటు నెం. 1073165049, డోర్ నెం. 9-58-5 దాఖలా స్థిరాస్తికి హద్దులు.
తూర్పు : ఈ ఆస్తి గోడ వెంబడి నసీర్‌ఖాన్ గారి ఆస్తిగోడ అ॥ 24-9 అం.లు
దక్షిణం : ఈ ఆస్తిగోడ వెంబడి మహమ్మద్ అబ్దుల్ బషీర్ గారి ఆస్తి గోడ అ॥ 12-9 అం.లు
పడమర : యింజం వెంకటేశ్వరరావు గారి ఆస్తి అ॥ 24-9 అం.లు
ఉత్తరం : మున్సిపల్‌రోడ్డు అ॥ 17-9 అం.లు

ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 48-81లు లేక చ.మీ. 40-81ల స్థిరాస్తి స్థలము, సదరు స్థలంలో వున్న గ్రౌండ్ మరియు ఫస్ట్‌ఫ్లోర్‌లుగా గల ఆర్‌సిసి బిల్డింగ్, సెకండ్ ఫ్లోర్‌లో గల ఎసిసి రేకుల షెడ్డు కట్టడములు మరియు సదరు కట్టడములకు అమర్చిన కలప, కరెంటు ఫిట్టింగ్స్, సర్వీసు మీటరు, సెక్యూరిటీ డిపాజిట్‌తో సహా గల ఆస్థిలో 2/3వ వంతు అనిర్ధిష్టపు జాయింటు హక్కులతో.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 30-4-2025

ఇట్లు
యం.జయప్రకాష్,
న్యాయవాది,
9-43-20, అప్పలస్వామి వీధి, మహంతిపురం,
విజయవాడ. సెల్ : **98480 75114.**

IN THE COURT OF THE HON'BLE XI ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT:HYDERABAD
O.P .No.2940 of 2021

Between:
A.Swapna and Others ..Petitioners
and
K.Srinivasa Rao and others ...Respondents

To.
1 K.Srinivasa Rao S/o K.Sita Ramaiah, aged about: Major, Occ:Owner of the crime vehicle, R/o.H.No. 7-26/2, Brahmamgari Temple, street, Kaikaluru, Krishna dist. AP Pin:521333.

Please take notice that the above OP is filed for Claiming Compensation. against the Respondents 1to 4 and the case stands posted to 21-04-2025, at 10-30 am for your appearance. If any person or through your counsel on the said date, if not appear the OP will be heard and determined in your absence.

[By order of the Court]

G. BRAHMANAD REDDY
Advocates for Petitioners
9-1-43/53/17/C, Prashanth Nagar,
Langer House, Hyderabad.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు నందు మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్
ఎ.ఎస్.నెం.112/2023 ఐ.ఎ. నెం. 395/2023

బిట్వీన్ :
అఖిలబేగం మరియు 8 మంది ....అప్పిలెంట్లు
మరియు
1) వహీదున్నిసా, భర్త మహ్మద్ అఫీజ్
వివేకానంద కాలనీ, నీలమ్మ వేపచెట్టు.
డాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఆం.ప్ర.
2) నజీమున్నిసా, భర్త మహ్మద్ షహదాద్
నీలమ్మవేపచెట్టు, అస్సాం గార్డెన్స్, 3వ ఫ్లోర్
ఫ్లాట్ నెం. 303, డాబా గార్డెన్స్, విశాఖపట్నం,
ఆం.ప్ర. ..... రెస్పాండెంట్ నెం. 4 & 5

నోటీసు :-

పైన ఉదహరించిన అప్పీలెంట్లు మీపై మహారాజశ్రీ కోర్టు నందు ఓ.ఎస్. నెం. 134/2017 1వ ఎడిషినల్ జూనియర్ సివిల్ కోర్టు నందు మచిలీపట్నం వారు ఇచ్చినటువంటి డిక్రీపై అప్పీలు దాఖలు చేసి యున్నాము. సదరు అప్పీలు తేది: 15-04-2025 నకు వాయిదా అయినది. మీకు ఎన్ని నోటీసులు ఇచ్చినను మహారాజశ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావటం లేదు. కావున మీరు ది: 15-04-2025 న మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా కోర్టు మచిలీపట్నం ఎదుట ఉదయం 10.00 గంటలకు మీరు గాని, మీ వకీలు గాని హాజరై మీ అన్సరు దఖలు చేసుకో, లేనిచో మహారాజశ్రీ కోర్టు వారు మీకు పరోక్షమంగా తీర్మానం చేయుదురు.

వాయిదా తేది: 15.04.2025
మచిలీపట్నం
తేది: 04.04.2025 **కె.వి. సూర్య ప్రకాశరావు,**
అప్పీలెంట్స్ తరుపున న్యాయవాది

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు నందు మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్
ఎ.ఎస్.నెం.112/2023

బిట్వీన్ :
అఖిలబేగం మరియు 8 మంది ....అప్పిలెంట్లు
మరియు
1) వహీదున్నిసా, భర్త మహ్మద్ అఫీజ్
వివేకానంద కాలనీ, నీలమ్మ వేపచెట్టు.
డాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఆం.ప్ర.
2) నజీమున్నిసా, భర్త మహ్మద్ షహదాద్
నీలమ్మవేపచెట్టు, అస్సాం గార్డెన్స్, 3వ ఫ్లోర్
ఫ్లాట్ నెం. 303, డాబా గార్డెన్స్, విశాఖపట్నం,
ఆం.ప్ర. ..... రెస్పాండెంట్ నెం. 4 & 5

నోటీసు :-

పైన ఉదహరించిన అప్పీలెంట్లు మీపై మహారాజశ్రీ కోర్టు నందు ఓ.ఎస్. నెం. 134/2017 1వ ఎడిషినల్ జూనియర్ సివిల్ కోర్టు నందు మచిలీపట్నం వారు ఇచ్చినటువంటి డిక్రీపై అప్పీలు దాఖలు చేసి యున్నాము. సదరు అప్పీలు తేది: 15-04-2025 నకు వాయిదా అయినది. మీకు ఎన్ని నోటీసులు ఇచ్చినను మహారాజశ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావటం లేదు. కావున మీరు ది: 15-04-2025 న మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా కోర్టు మచిలీపట్నం ఎదుట ఉదయం 10.00 గంటలకు మీరు గాని, మీ వకీలు గాని హాజరై మీ అన్సరు దఖలు చేసుకో, లేనిచో మహారాజశ్రీ కోర్టు వారు మీకు పరోక్షమంగా తీర్మానం చేయుదురు.

వాయిదా తేది: 15.04.2025
మచిలీపట్నం
తేది: 04.04.2025 **కె.వి. సూర్య ప్రకాశరావు,**
అప్పీలెంట్స్ తరుపున న్యాయవాది

DOCUMENT MISSING

Sub: Missing of Original MODT Doc.2425/2017 Dt. 25-07-2017 SRO Nandigama
Ponduru Ramarao S/o. Venkaiah, resident of Bandipalem Village, Jaggaiahpet have obtained loan from Konakanchi Branch Vide Loan A/c. No.029713100028748 and executed a Deposit of Title Deed in favour of our Branch on 25-07-2017 the said Deposit of Title Deed was Registered in Nandigama SRO as Document No.2425/2017, Whereas the said MODT was misplaced in the Branch, If anybody found the said MODT Please handover it to The Manager, Union Bank of India, Konakanchi Branch.

CHANGE OF NAME

I, SHOBANA KONDAMADUGULA W/o. KOTI REDDY KONDAMADUGULA (old name) Resident of D.No.3-99B, Near CSI Town Church, Samatha nagar, Nuzvid, Eluru District, Andhra Pradesh-521201. My Name has been changed to **SHOBANA GORINTLA W/o. KOTI REDDY KONDAMADUGULA (New name)**.Hereafter my name is known as **SHOBANA GORINTLA W/o. KOTI REDDY KONDAMADUGULA.**

CHANGE OF NAME

I, VENKATESWARAREDDY GUJJULA S/o. KOTI REDDY (old name) Resident of D.No.41-24-39, Nera Ganganamma Temple, Krishna Lanka, Vijayawada, NTR District, Andhra Pradesh-520013. My Name has been changed to **GUJJULA VENKATAREDDY S/o. KOTI REDDY (New name)**.Hereafter my name is known as **GUJJULA VENKATAREDDY S/o. KOTI REDDY.**

ప్రకటన

మా క్లయింట్సు యన్.టి.ఆర్. జిల్లా, తిరువూరు మండలం, ముట్టికుంట్ల, తూర్పు బజారు, డోరు నెం.3-15 రు. కాపురస్తులు ఆశపు కూర్మారావు గారి కుమారులు గోదా (లేటు) రామానుజయ్య గారి కుమారుడు గోదా నాగ మాధవరావు గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది.

మా క్లయింటు దిగువ షెడ్యూలులో ఉదహరించిన ఆస్తిని ది.09.10.2017వ తేదీన విజయవాడ కాపురస్తురాలు బొమ్మారెడ్డి సామ్రాజ్యం గారి వలన యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ టౌన్, పటమట, పంట కాలువ రోడ్డు దగ్గర, న్యూ పి అండ్ టి కాలనీ, సెవెన్త్ రోడ్డు, ప్లాటు నెం.230రు. కాపురస్తులు మూల శ్రీనివాసరెడ్డి గారి భార్య మూల వినీల గారు క్రయమును పొంది, శ్రీ గుణదల సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం.5551/2017 రుగా రిజిస్టరు కాబడిన క్రయ దస్తావేజు రీత్యా గుణదల రీ. సర్వే నెం. 12/3బి1, ప్లాటు నెం.4 రు దాఖలా చ.గ.210 లులోదక్షిణము వైపు భాగమైన చ.గ.105 లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు కొంత పైకమును చెల్లించి, విక్రయ ఖరారు అగ్రిమెంటును వ్రాసుకొని యున్నారు. సదరు అమ్మకం పై లేక షెడ్యూలు ఆస్థిపై హక్కులు గానీ, ఆక్షేపణలు గానీ, అభ్యంతరములు గానీ, క్లైమ్‌లు కానీ, ఎటువంటి జప్తులు గానీ, దావాలు గానీ వున్నచో మాకు యీ ప్రకటన వెలువడిన తేదీ నుండి ఏడు దినములలో రిజిస్టర్ పోస్టు విత్ ఎక్నాలెడ్జిమెంటు ద్వారా తెలియ పరచవలెను. దరిమిలా వచ్చే ఎట్టి క్లయిములు గానీ, అభ్యంతరములు గానీ నా క్లయింట్సుపై ఎంత మాత్రము బైండు చేయజాలవని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూలు : యన్.టి.ఆర్. జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ టౌన్, గుణదల రీ. సర్వే నెం.12/3బి1 రు దాఖలా ప్లాటు నెం.4పి దాఖలా పై విధముగా నాకు సంక్రమించి యీరోజున మీకు విక్రయ ఖరారుపరచిన ఆస్తికి హద్దులు : తూర్పు : యితరుల ఆస్తి అ18.11లు, దక్షిణము : ప్లాటు నెం.5 రు దాఖలా ఆస్తి , అ.50.00లు, పడమర : అ.33 లు వెడల్పు గల రోడ్డు , అ18.11లు, ఉత్తరం: పతివాడ మాధవి అనంత సాయిలక్ష్మి గారు యీరోజున గోదా వెంకట లక్ష్మీ గారికి విక్రయ ఖరారు పరచిన ఆస్తి అ.50.00 లు యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.105 లు లేక చ.మీ. 87.79 ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును

G. SIVA PRASADA RAJU, B.Com., B.L..
ADVOCATE & NOTARY. Ph:99480 84840
Regd. No: 5758
#23-5-6, Vandanapu Vari Street. Satyanarayanapuram, VIJAYAWADA-520 011.

ప్రకటన

మా క్లయింట్సు యన్.టి.ఆర్. జిల్లా, తిరువూరు మండలం, ముట్టికుంట్ల, తూర్పు బజారు, డోరు నెం.3-15 రు. కాపురస్తులు ఆశపు కూర్మారావు గారి కుమారులు గోదా శ్రీనివాసరావు గారి భార్య గోదా వెంకట లక్ష్మీ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది.

మా క్లయింటు దిగువ షెడ్యూలులో ఉదహరించిన ఆస్తిని ది.09.10.2017వ తేదీన విజయవాడ కాపురస్తురాలు బొమ్మారెడ్డి సామ్రాజ్యం గారి వలన తెలంగాణా రాష్ట్రం, కొత్తగూడెం, ప్రకాష్ నగర్, డోరు నెం. 8-5-87 రు కాపురస్తులు పతివాడ శ్రీనివాసరావు గారి భార్య పి.యమ్.ఎ. సాయిలక్ష్మి (పతివాడ మాధవి అనంత సాయిలక్ష్మి) గారు క్రయమును పొంది, శ్రీ గుణదల సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం.5552/2017 రుగా రిజిస్టరు కాబడిన క్రయ దస్తావేజు రీత్యా గుణదల రీ. సర్వే నెం. 12/3బి1, ప్లాటు నెం.4 రు దాఖలా చ.గ.210 లులో ఉత్తరము వైపు భాగమైన చ.గ.105 లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు కొంత పైకమును చెల్లించి, విక్రయ ఖరారు అగ్రిమెంటును వ్రాసుకొని యున్నారు. సదరు అమ్మకంపై లేక షెడ్యూలు ఆస్థిపై హక్కులు గానీ, ఆక్షేపణలు గానీ, అభ్యంతరములు గానీ, క్లైమ్‌లు కానీ, ఎటువంటి జప్తులు గానీ, దావాలు గానీ వున్నచో మాకు యీ ప్రకటన వెలువడిన తేదీ నుండి ఏడు దినములలో రిజిస్టర్ పోస్టు విత్ ఎక్నాలెడ్జిమెంటు ద్వారా తెలియ పరచవలెను. దరిమిలా వచ్చే ఎట్టి క్లయిములు గానీ, అభ్యంతరములు గానీ నా క్లయింట్సుపై ఎంత మాత్రము బైండు చేయజాలవని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

షెడ్యూలు : యన్.టి.ఆర్. జిల్లా, గుణదల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ టౌన్, గుణదల రీ. సర్వే నెం. 12/3బి1 రు దాఖలా ప్లాటు నెం.4పి దాఖలా పై విధముగా నాకు సంక్రమించి యీరోజున మీకు విక్రయ ఖరారుపరచిన ఆస్తికి హద్దులు : తూర్పు : యితరుల ఆస్తి అ5. 18.11లు, దక్షిణము: మూల వినీల గారు యీరోజున గోదా నాగ మాధవరావు గారికి విక్రయ ఖరారు పరచిన ఆస్తి అ5.50.00లు, పడమర : అ.33 లు వెడల్పు గల రోడ్డు అ5. 18.11లు, ఉత్తరం : కల్లం వెంకట బసవమ్మ గారి ప్లాటు నెం.3 రు దాఖలా ఆస్తి అ.50.00 లు . యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.105 లు లేక చ.మీ.87.79 ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును .

G. SIVA PRASADA RAJU, B.Com., B.L..
ADVOCATE & NOTARY. Ph:99480 84840
Regd. No: 5758
#23-5-6, Vandanapu Vari Street. Satyanarayanapuram, VIJAYAWADA-520 011.

గ్యాస్ ధర పెంపుపై నిరసనలు

ఉయ్యూరులో మాట్లాడుతున్న వై.నరసింహారావు

ప్రజాశక్తి-ఉయ్యూరు: పెరుగుతున్న ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు గుదిబండగా మారాయని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. గ్యాస్ ధర పెంపుపై మంగళవారం ఉయ్యూరు సెంటరు ప్రధాన కూడలిలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పక్క నిత్యావసరాల ధరలు ప్రతి నిత్యం పెరుగుతూనే ఉన్నాయన్నారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా దేశంలో సిలిండర్ ధరలు తగ్గవెందుకో నేటి పాలకులు సామాన్యులకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంలో కార్పొరేట్ సంస్థలు రాజ్యమేలుతున్నాయని, ప్రపంచ కుబేరుల్లో దేశం నుండి

బాపులపాడు మండలం బండారుగూడెంలో...

ముందు వరుసలో ఉన్న వారికి లక్షల కోట్లు బ్యాంకులు రుణమాఫీ చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ నిరసిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వరరావు, శీలం నారాయణరావు, కళ్లం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు వై.మధు, ఆర్‌సిపి రెడ్డి, పవన్‌కుమార్, పంచకర్ల రంగారావు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు రజిని, ఉయ్యూరు మండల కమిటీ సభ్యులు బి.రాజేష్, బి.కీర్తి, నెమ్మది గోపాల్, కలపాల రవి తదితరులు పాల్గొన్నారు. **ఉంగుటూరు:** బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు లెనిన్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు పేదలందరినీ ధనికులను చేస్తామని, గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గిస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన తరువాత ధరలను పెంచి ప్రజల మీద భారం వేయడం ధనవంతులను చేయడమా అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ బండకు 50 రూపాయలు చొప్పున ధర పెంచడంతో పాటు పెట్రోలు, డీజిల్‌పై రెండు రూపాయలు ట్యాక్స్ పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సునీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): గ్రేడ్-6 పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.గోపిచంద్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి డా.జె.అరుణ కు వినతి పత్రం అందజేశారు. గ్రేడ్-6 కార్యదర్శులు ప్రొవిజినల్ సీనియారిటీ లిస్ట్ లో లేవనెత్తుతున్న అభ్యంతరాలను పరిగణలోనికి తీసుకుని, ఫైనల్ సీనియారిటీ లిస్టు తయారు చేయాలని కోరారు. ఈ విషయంపై జిల్లా పంచాయితీ అధికారి స్పందిస్తూ పరిశీలించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సురేష్ బాబు, చంద్ర శేఖర్, రాజేష్ మరియు వివిధ మండలాల గ్రేడ్ 6 కార్యదర్శులు పాల్గొన్నారు.

సౌండ్ సిస్టమ్ బహూకరణ

ప్రజాశక్తి-మొవ్వ : శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళా పీఠంకు ప్రవాస భారతీయురాలు, నాట్యాచారిణి తురగా గీతా అపర్ణ రూ.50 వేలు విలువ చేసే వాటర్ ప్రూఫ్‌పైర్, మైక్ సెట్, యాంప్లిఫైర్, మిక్సర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు ఆంధ్ర ప్రాంతం ప్రాంగణాల స్పెషలాఫీసర్ ఆచార్య వి

నిర్మల బాబు, కళాపీఠం ప్రిన్సిపల్ ఎం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చింతా రవిబాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు అభినందనలు తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ముంబై హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న మాజీ మంత్రి కొడాలి నాని కోలుకుని సంపూర్ణ ఆయురారోగ్యంతో తిరిగి రావాలని కోరుతూ వృద్ధులకు భోజనాలు అందజేశారు. మంగళవారం బేతవోలు శాంతి వద్దాశ్రమంలో శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో కంతేటి హరిబాబు సౌజన్యంతో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, నాయకులు మట్టా జాన్‌విక్టర్, పర్వతనేని ఆనంద్, కొంకితల ఆంజనేయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు విఆర్‌ఓలకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి-గుడివాడ : జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు గుడివాడ మండలంలో నలుగురు విఆర్‌ఓలు ఉద్యోగోన్నతి పొందినట్లు మంగళవారం విఆర్‌ఓలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన గుడివాడ మండలం శేరీ గొల్వేపల్లి గ్రామ రెవెన్యూ అధికారి కాటూరి అనిల్‌కుమార్, బొమ్ములూరు గ్రామ రెవెన్యూ అధికారిణి షేక్ మరియాంబి, వలివర్తిపాడు గ్రామ రెవెన్యూ అధికారి పి.శ్యాంబాబు, మోటూరు గ్రామ రెవెన్యూ అధికారి బి.సాల్మన్ రాజులకు పదోన్నతులు రావడం పట్ల సిబ్బంది అభినందనలు తెలిపారు.

హోమియో రీసెర్చ్ సెంటర్‌లో వైద్య సేవలు

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ హోమియో రీసెర్చ్ సెంటర్ ప్రజలకు వైద్య సేవలను అందుబాటులో ఉన్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ కిషన్ బానోత్ తెలిపారు. మంగళవారం ఛాంబర్‌లో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిషన్ బానోత్ మాట్లాడుతూ గుడివాడ హోమియో రీసెర్చ్ సెంటర్‌లో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఐదుగురు స్పెషలిస్ట్ వైద్యులు సెంటర్లో వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. అత్యాధునిక వైద్య యంత్రాలు అందుబాటులో ఉన్నాయని, దక్షిణ భారతదేశంలోని ఒరిస్సా, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుండి గుడివాడ రీసెర్చ్ సెంటరుకు వచ్చి వైద్య సేవలు పొందుతారని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న హోమియో వైద్యులు

అగ్నిప్రమాద బాధితులకు ఐవిఎం సేవలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: అభాగ్యులకు ఐవిఎం సేవలు వరంగా నిలుస్తున్నాయని అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. మోపిదేవిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు పూరిళ్ళు పూర్తిగా కాలిపోగా బాధితులు కట్టుబట్టలతో నిలిచారు. వారికి మంగళవారం సాయంత్రం పురిటిగడ్డ ఐవిఎం ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆధ్వర్యంలో సహాయం చేశారు. అగ్ని ప్రమాద బాధితులు సింగోతు నిర్మల, మొర్ల సీతా మహాలక్ష్మి, పెండ్ర ముసలి, రాజులపాటి రాజేశ్వరమ్మలకు ఐవిఎం సురేష్ రూ.పది వేలు చొప్పున రూ.నలభై వేలు ఆర్థిక సహాయం చెక్కులను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ చేతుల మీదుగా అందచేశారు. రూ.12వేలు వ్యయంతో నాలుగు కుటుంబాల వారికి దుస్తులు, నిత్యావసర సరుకులు సహాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి వేములపల్లి స్విటిన్ రాస్, నీటి సంఘం అధ్యక్షులు వేములపల్లి పిచ్చేశ్వరరావు, నాయకులు బాదర్ల లోలాక్షు నాయుడు, కోసూరు రామాంజనేయులు, బడే సుబ్బారావు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కమ్మ కాపు ఆర్యవైశ్య బ్రాహ్మణ క్షత్రియ కులస్థులకు కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. 718 మంది దరఖాస్తు చేసుకోగా 525 మంది హాజరయ్యారు. ఎంపిడిఓ సిహెచ్.వెంకటేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటర్వ్యూలను మచిలీపట్నం నియోజకవర్గం ప్రత్యేకాధికారిణి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ సుజన పరిశీలించారు. **ఉంగుటూరు:** మండలంలోని 15 గ్రామాలకు చెందిన 290 మంది బిసి, ఇతర కార్పొరేషన్ రుణాల కోసం దరకాస్తు చేసుకోగా ఇంటర్వ్యూలకు 241 మంది హాజరయ్యారని ఎంపిడిఓ కె.జోగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించగా వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నిత్యాన్నదానం పథకానికి మంగళవారం తెనాలికి చెందిన జి.వెంకట్, రాధ దంపతులు రూ.1,00,116 చెక్ రూపంలో డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావుకు అందజేశారు. దాతలను ఆలయ

మర్యాదలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ: రెండో వార్డ్ బీసీ కాలనీలోని కోదండ రామాలయంలో నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో

కాలనీవాసుల ఆహ్వానం మేరకు శ్రీనివాస్ పాల్గొని ఆలయంలో సీతారాములను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. అనంతరం అన్న సమారాధనలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గమ్మ అమ్మవారి టెంపుల్ సభ్యురాలు విశ్వనాథపల్లి పాప, నాగమల్లేశ్వరి, ఆదిలక్ష్మి, కాపవరపు శివకుమార్, నాగినేని సాయికృష్ణ, మెగావత్తు దుర్గారావు, సయ్యద్ బషీద్, సయ్యద్ కళాందర్ పాల్గొన్నారు.

పంట కాల్వలో మురుగు కలపొద్దని నిరసన

ప్రజాశక్తి-చల్లపల్లి: శ్రీనగర్ లోని పంట కాలువలోకి చల్లపల్లి మురుగునీరు కాలువ కలుపే ప్రయత్నాన్ని శ్రీనగర్ వాసులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం చల్లపల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావుకు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని పాగోలు పంచాయతీ శివారు శ్రీనగర్ లో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండగా చల్లపల్లి గ్రామంలో మురుగు పాగోలు పంచాయతీలో కలపటంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చల్లపల్లి పంచాయతీ పరిధిలోని కోమలానగర్ అపార్ట్మెంట్ ఇతర నివాస్తులు మురిగిపోవుటకు వసతులు ఉండగా మురుగునీటిని మా గ్రామం వైపు మళ్లించే ప్రయత్నాలు విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కోమలా నగర్ మురుగు నీరు పోవుటకు ప్రధాన డ్రైన్ నుంచి చల్లపల్లి మురుగు నీరు పోయే మార్గం వదిలిపెట్టి మరో మార్గంలో పడమర దిశగా మా గ్రామ పరిధిలోకి డ్రైనేజీ ఏర్పాట్లు చేయటంపై మహిళలు ప్రశ్నించారు. పంట కాలువ లోనికి మునుగునీరు కాలువ కలుపుట అన్యాయమని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చల్లపల్లి పంచాయతీ చేస్తున్న ప్రయత్నాల కారణంగా

మురుగునీరు పోయే మార్గం లేక శ్రీనగర్ మురుగునీటి కాలువ్యం బారిన పడుతుందని, అలాంటి ప్రయత్నాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

ఇంకెన్నాళ్లీ తాగు, సాగునీటి కష్టాలు

ప్రజాచైతన్య యాత్రలో గుర్తించిన సమస్యలు

నందిగామ మండల ప్రజల ఆవేదన

ప్రజాశక్తి - నందిగామ : సిపిఎం ప్రజా చైతన్య యాత్రలతో నందిగామ నియోజకవర్గంలో నాయకుల దృష్టికి ప్రజలు అనేక సమస్యలు తీసుకువచ్చారు. ముఖ్యంగా నందిగామ నియోజకవర్గంలో తాగునీరు, సాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రజాప్రతినిధులు, పాలకవర్గాలు, ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంకెన్నాళ్లు ఈ తాగు, సాగునీటి ఇబ్బందులు అంటూ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నందిగామ పట్టణంలో 50 వేలకు పైగా జనాభా వున్నారు. ప్రజలకు నిరంతరం మంచి నీరు అందించటంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. గతంలో వారం పది రోజుల వరకు మంచినీరు వచ్చేది కాదు. సిపిఎం ప్రజాసంఘాలు ఆందోళన ఫలితంగా రెండు మూడు రోజులకు ఒకసారి మంచి నీరందుతుంది. దూర ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచి నీరందిస్తున్నారు. నందిగామ నియోజకవర్గంలో పంట పొలాలకు సాగునీరు లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అనాసాగరం - శనగపాడు గ్రామాల పరిధిలో ఎన్ఎస్‌పి సాగునీరు లేక మాగాణి పంట పొలాలు నిట్టనిలువునా ఎండిపోగా సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో రైతులు ఆందోళన చేసి చివరి భూములకు సాగునీరు వచ్చేలా పోరాటం చేసి సాధించుకున్నారు.

వేదాద్రి - కంచల ఎత్తిపోతల పథకం మూలన పడి ఆరేళ్లు అవుతోంది. గత ప్రభుత్వంలో మోటార్ల మరమ్మతులకు కూడా నిధులు లేక, మోటార్లు తుప్పు పట్టి ఎందుకు పనికిరాకుండా పోయాయి.

దూర ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచి నీరు అందిస్తున్న దృశ్యం

నియోజకవర్గంలో మూడు గ్రామాలకు, నందిగామ, చంద్రపాడు మండలంలో 32 గ్రామాల పరిధిలోని రైతులకు సాగు నీరు రావడంతో నియోజకవర్గంలోని ఆయకట్టుకు సాగునీరు లేక పంటలు పండక అన్నదాతలు నష్టపోతున్నారని రైతులు ఆందోళన చేస్తున్నారు. నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేయించాలని రైతులు ఆందోళన చేయగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముప్పాళ్ల గ్రామానికి వచ్చిన సమయంలో రైతులు వినతిపత్రం ఇవ్వడంతో సిఎం స్పందించి రూ.15 కోట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో వేదాద్రి వద్ద కృష్ణానదిపై ఈ పథకాన్ని ఫేజ్ - 1, ఫేజ్ -2 గా ఏర్పాటు చేయడం ద్వారా 17 వేల ఎకరాలకు సాగునీరు సరఫరా అయ్యి జగ్గయ్యపేట

నందిగామలో టిడ్కో ఇళ్లను పూర్తి చేయాలని సిపిఎం ప్రజాసంఘాలు ఆందోళన చేస్తున్న దృశ్యం (ఫైల్)

పంటలు సస్యశ్యామలం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. నందిగామలో చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నందిగామ పట్టణంలో జి ప్లస్ త్రీ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, టిడ్కో ఇళ్లను తక్షణమే పూర్తి చేయాలని, జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. నందిగామ పట్టణంలో వీధి లైట్లు వెలగటం లేదు. రామన్న పేట రోడ్డులో సెంటర్ లైటింగ్ లైట్లు వెలగటం లేదు. తొమ్మిది నెలల నుండి సెంటర్ లైటింగ్ లైట్లు వెలగకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని, తక్షణమే సెంటర్ లైటింగ్ లైట్లు పూర్తిగా వెలిగించాలని ప్రజలు కోరుతున్నారు. నందిగామ పాత హరిజన వాడ, కొత్త హరిజన వాడలో డ్రెయినేజీ, పారిశుధ్య పనులు మెరుగుపరచాలని కోరుతున్నారు.

నాట్యాచారిణి చరిష్మా దేవికి యువ నాట్యగురు పురస్కారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సాంప్రదాయ, కూచిపూడి నాట్యానికి సేవలందిస్తున్న శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ వ్యవస్థాపక కార్యదర్శి నాట్యాచార్య సప్పా శివకుమార్ శిష్యురాలు దాము చరిష్మా దేవిని విజయవాడ గాంధీ నగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో యువ నాట్యగురు పురస్కారంతో సత్కరించారు. కొండపల్లికి చెందిన నాట్య గురువు దాము చరిష్మా దేవి ఘన సత్కారంపై మాట్లాడుతూ కూచిపూడి నాట్య సాంప్రదాయాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి తమ గురువులు సప్పా శివకుమార్‌తో కలిసి మరింత సేవ చేస్తానన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి రైల్వే స్టేషన్ సెంటర్‌లో చరిష్మా దేవి కూచిపూడి నృత్య శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురువు నాట్య చార్య సప్పా శివకుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మైలవరం : ద్విచక్ర వాహనాన్ని మినీ లారీ ఢీకొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన పుల్లూరు సమీపంలో మంగళవారం జరిగింది. సేకరించిన వివరాలు ప్రకారం మండలంలోని బాడవ గ్రామానికి చెందిన ఆకుతోట శ్రీనివాసరావు (35) కూరగాయలు తరలించే వాహనాలకు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం వాహనాన్ని కిరాయికి మాట్లాడి ఎన్టీఆర్ కాలనీ నుండి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా తిరువూరు నుండి మైలవరం వస్తున్న పార్సిల్దారి హరీష్ హోటల్ జాతీయ రహదారి వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే శ్రీనివాసరావు మృతి చెందాడు. శ్రీనివాసరావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

న్యాయవాదుల విధులు బహిష్కరణ

ప్రజాశక్తి - నందిగామ : న్యాయవాదులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఖండిస్తూ నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ కలిసి ఉమ్మడిగా మంగళవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్, న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసనలు తెలిపారు. న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అడ్వకేట్ యాక్ట్ ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, కోర్టులకు, కక్షి దారులకు మధ్య సంధానకర్తగా ఉన్న న్యాయవాదులపై దాడులు జరగటం హేయమైన చర్య అని ఖండించారు. న్యాయవాదులపై చులకన భావంతో ప్రవర్తిస్తున్న అల్లరి మూకలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అద్దంకి మణిబాబు, ఉపాధ్యక్షులు వి.విజయకుమార్, జాయింట్ సెక్రెటరీ యు.డేవిడ్ రాజ్, ట్రెజరర్ ఎం.స్టాలిన్, లైబ్రేరియన్ ఆజాద్

బాబు, స్పోర్ట్స్ కల్చర్ జి.రామారావు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సిహెచ్. సాంబశివరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి కాంతారావు,వి. కిషోర్. కె చరణ్, అరుణ్ కుమార్ సీనియర్ న్యాయవాదులు యు జవహర్ బాబు, బి.గోపి, బి.మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

88 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం 2, 5, 6వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 88 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని సంబంధిత కోర్టులలో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తులు లెనిన్ బాబు, ఆర్.వి.ఎస్.శర్మ 88 మందిలో 11 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున మిగిలిన 77 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారు.

మాట్లాడుతున్న టిడిపి ఫ్లోర్ లీడర్ బాలస్వామి

'ఎవరికీ ముడుపులివ్వొద్దు'

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థలో మేయర్ దగ్గర నుంచి అధికారపార్టీకి చెందిన ఏ ఒక్కరికి కూడా అధికారులు, ఉద్యోగులు లంచాలు/ముడుపులు ఇవ్వాల్సిన పని లేదని, ముడుపులు ఇవ్వాలని ఇంకా వారి నుంచి వత్తిడి వస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలని టిడిపి ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి అన్నారు. వియంసిలోని టిడిపి చాంబర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌన్సిల్‌లోని అధికారపార్టీ మేయర్‌కు, ఇతరులకు ఇక నుంచి ముడుపులు/లంచాలు ఇవ్వాల్సిన పని లేదని అన్నారు. ముడుపులు ఇవ్వాలని వత్తిడి తీసుకొస్తుంటే...అటువంటి వారి వివరాలు తెలపాలని కోరారు. ఒక వేళ అధికారపార్టీ మేయర్, ఇతర నాయకులు వత్తిడి మేరకు ఇంకా ముడుపులు ఇస్తూ పోతుంటే...అటువంటి అధికారులు/ ఉద్యోగుల పేర్లను సైతం బహిర్గతం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి రాస్తామన్నారు. నగరపాలక సంస్థలోని అవినీతి అక్రమాలు, అధికారపార్టీ కార్పొరేటర్ల వ్యవహారాన్ని టిడిపి ఎంపి, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకురావాలని కోరారు.

బిసి, ఒసి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

ఇబ్రహీంపట్నంలో

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పురపాలక సంఘ పరిధికి సంబంధించి బిసి, ఒసి కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులకు కొండపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. పట్టణ పరిధిలో నాలుగు బ్యాంకుల ప్రతినిధులు అప్లికేషన్ పరిశీలించారు. 360 దరఖాస్తులకు గానూ 343 మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు కొండపల్లి మున్సిపల్ కమిషనర్ బి రమ్య కీర్తన తెలిపారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని 10 గ్రామాలకు సంబంధించి బిసి, ఒసి కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులకు ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల పరిధిలోని 11 బ్యాంకులకు చెందిన ప్రతినిధులు లబ్ధిదారుల అప్లికేషన్ పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలో 596 దరఖాస్తులు రాగా 425 మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు హాజరైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సునీత శర్మ తెలిపారు.

మైలవరం : ఒబి ఎంఎంఎస్ సబ్సిడీ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. వెనుకబడిన తరగతుల కులాలు ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కమ్మ, కాపు, రెడ్డి, శాలివాహన మేదర కార్పొరేషన్ ద్వారా

మైలవరంలో...

దరఖాస్తులు చేసుకున్న వారికి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 489 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపిడిఒ అనురాధ తెలిపారు. వివిధ బ్యాంకులకు చెందిన మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. **గంపలగూడెం :** రాష్ట్ర ప్రభుత్వం బిసి కాపు ఒసి ఈడబ్ల్యూ బిసి కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ విషయమై గంపలగూడెం మండలంలో అన్ని గ్రామాల నుండి 1,107 మంది లబ్ధిదారులు వివిధ రకాల రుణాలను కోరుతూ అర్జీ చేశారు. ఈ విషయమై స్థానిక ఐకెపి కార్యాలయ ప్రాంగణంలో మండలంలో ఉన్న యూనియన్, సప్తగిరి, ఎస్‌బిఐ, బ్యాంక్ మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు స్థానిక ఎంపిడిఒ పివిఎస్ నాగేశ్వరరావు తెలిపారు. 1,047 అర్జీలకు గానూ, 946 మంది హాజరైనట్లు నాగేశ్వరరావు వివరించారు. ఈ ఇంటర్వ్యూలో పది కౌంటర్లు ఏర్పాటు చేయగా, పంచాయతీ కార్యదర్శులతో పాటు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది సేవలందించినట్లు వివరించారు.

సంక్షేమం, అభివృద్ధికి చేయూత అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ అధికారులతో సామాజిక బాధ్యత నిధులు (సిఎస్ఆర్) నిధుల వినియోగంపై సమావేశం నిర్వహించారు. ఈ విషయమై బెల్ కంపెనీ ప్రతినిధులు, నాబార్డ్, ఎస్ ల్యాబ్ ప్రతినిధులతో సిఎస్ఆర్ నిధుల కేటాయింపుపై జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చాలా అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణం నిధుల కొరత వలన సగంలో ఆగిపోయాయన్నారు. మిగిలిన భవనాలను పూర్తి చేయుటకు కార్పొరేట్ సంస్థలు వారి సిఎస్సార్ నిధులు కేటాయించేందుకు ముందుకు రావాలన్నారు. అలాగే జిల్లాలో దివ్యాంగుల జాబితా సిద్ధంగా ఉందని వారికి కావలసిన వివిధ రకాల వినికిడి యంత్రాలు, కాలిపర్స్, ఊత కర్రలు, లాప్టాప్ లు, చేతి కర్రలు తదితర పరికరాలను సమకూర్చేందుకు నిధులు అందజేయాలన్నారు. మొవ్వ డిగ్రీ కళాశాల, గుడివాడ ఐటిఐలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు నెలకొల్పడానికి అవసరమైన నిధులు సమకూర్చాలన్నారు. జిల్లాలోని మార్కెట్ యార్డులో కోల్డ్ స్టోరేజ్ భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులు కూడా సమకూర్చాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ఆరోగ్య పథకంలో సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకంలో ప్రయోజనం పొందేందుకు వీలుగా వారి పేర్లు నమోదు చేయుటకు, ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో ఎన్టీఆర్ వైద్య సేవలు బృందం, కలెక్టరేట్ అధికారులతో ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగుల ఆరోగ్య పథకంలో పేర్లు నమోదు చేసుకుని సంబంధిత కార్డు పొందే లాగా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక రోజున ఉద్యోగుల ఆరోగ్య పథకంలో పేర్లు నమోదు చేసుకొనుటకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

మొక్కజొన్న రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-పమిడిముక్కల

అకాల వర్షానికి మొక్కజొన్న రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని మేడూరుపాలెం, పైడికొండలపాలెం, చోరగుడి తదితర గ్రామాల్లో మొక్కజొన్న పంట వేశారు. అకాల వర్షానికి మొక్కజొన్న తడిసి పాడైపోతుందని, వ్యవసాయ శాఖ అధికారులు పరదాలు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

వైసిపి లిక్కర్ స్కామ్‌ను బయటపెడతాం : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో పేదల రక్తాన్ని తాగిన వైసీపీ నేతలు నేడు మద్యం వ్యాపారంలో ఏదో జరిగిపోతోందని మాట్లాడుతున్నారని, త్వరలోనే వైసిపి హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్‌ను బయటపెడతామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం మచిలీపట్నం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మద్యం దోపిడి లక్ష్యంతో గతంలో ఎక్సైజ్ శాఖను సెబ్ పేరుతో నాశనం చేశారన్నారు. మద్యం దోపిడీకి ఎవరూ అడ్డు రాకుండా ఉండేందుకు డిస్టిలరీలను బెదిరించి, భయపెట్టి హస్తగతం చేసుకున్నారన్నారు. మొత్తం కుంభకోణంపై సీఐడీ విచారణ జరుగుతోందని, సిట్ కూడా వేశామని ప్రతి ఒక్కరి పాత్రను బట్టబయలు చేసి చూపిస్తామని చెప్పారు. తప్పు చేయనప్పుడు ముందస్తు బెయిల్ కోసం ఎందుకు ప్రయత్నిస్తున్నారు? ఫైళ్లు ఎందుకు తగులబెట్టారు? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి హయాంలో తయారు చేసిన కల్తీ మద్యాన్ని డిపోల్లోనే దాచిపెట్టామని, వాటిని ఇప్పటికే పరీక్షించి నివేదికలు సిద్ధం చేశామన్నారు. సీఐడీ, సిట్ విచారణ వేగవంతంగా జరుగుతోందని, డిస్టిలరీల్లో విద్యుత్ బిల్లుల వినియోగాన్ని కూడా పరిశీలిస్తున్నామన్నారు. తప్పు చేసిన ఏ ఒక్కరిని వదిలి పెట్టే ప్రశక్తే లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

పోలవరం కాల్వకు నీరు విడుదల చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం: పోలవరం కాలువకు నీరు విడుదల చేసి మెట్ట చెరువులు నింపాలని సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. పోలవరం కాలువ ద్వారా గన్నవరం నియోజకవర్గంలోని 54 గ్రామ పంచాయతీల్లో చెరువులకు అందుతుందని చెప్పారు. వర్షాలు పూర్తిస్థాయిలో పడని పరిస్థితుల్లో చెరువుల్లో నీరు రాలేదన్నారు. పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. మెట్ట గ్రామాల్లో చెరువులు నింపడానికి పోలవరం కాలువ వరం లాంటిదని తెలిపారు. పోలవరం కాలువకు నీరు వదిలని కారణంగా మెట్ట గ్రామాల్లో చెరువులు ఎండుతున్నాయని తెలిపారు. వేసవి కావడంతో మరింత సమస్య ఎదురవుతుందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో పోలవరం కాలువకు నీటిని విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు.

తెలుగు భాషాభివృద్ధికి కృషి : సుబ్బారావు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: తెలుగు భాషాభివృద్ధికి తుది శ్వాస వరకు కృషి చేస్తానని ప్రపంచ తెలుగు రచయితల సంఘాధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు అన్నారు. ఉగాదికి ప్రతిష్టాత్మక కళారత్న (హంస) అవార్డు అందుకున్న ఆయన్ను సింగలూరులో భాగ్య విధాత చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్, సరస్వతి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ తెలుగు భాష కోసం ప్రపంచ దేశాల్లో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. గుడ్లవల్లేరు ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ సుబ్బారావు 60ఏళ్ల పాటు తెలుగు భాషాభివృద్ధి కోసం ఉద్యమాన్ని నిర్విరామంగా చేయటం గర్వించదగ్గ విషయమన్నారు. గుడివాడ పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సంస్థ అధినేత పుట్టి నాగలక్ష్మి మాట్లాడుతూ ఎంతోమంది కవులు, కవయిత్రలను సుబ్బారావు తయారు చేసిన ఘనత ఉందన్నారు. మచిలీపట్నం భావతరంగిణి అధ్యక్షుడు భవిష్య మాట్లాడుతూ ఎంతోమంది సినీ కవులతో పాటు రాష్ట్ర స్థాయి ప్రముఖులతో సరసనతో ఎన్నో తెలుగు భాషాభివృద్ధి కార్యక్రమాల సృష్టికర్త సుబ్బారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి నందం శ్రీనివాసరరావు, గ్రామస్తులు నందం నాగ సుధాకర్, మాచర్ల రమణయ్య, బిట్రా అర్జునరావు, నాగ మల్లేశ్వరరావు, పైడేశ్వరరావు, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి చెరువు కలుషితం

ప్రజాశక్తి-నందివాడ: మండలంలోని ఇలపర్రు శివారు లక్ష్మీనరసింహాపురం గ్రామ తాగునీటి చెరువు కలుషితమవుతుంది. ఆక్వా చెరువులకు పనికి వెళ్లి వచ్చి పలువురు స్నానాలు చేస్తున్నా, పశువులకు నివాసంగా మారినా ఎవ్వరూ పట్టించుకోవడంలేదు. అసలే వేసవికాలం నేపథ్యంలో చెరువుల్లో ఉన్న అతి తక్కువ నీరు పశువుల మలమూత్ర వ్యర్థాలతో కలుషితమై ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదముందని పలుమార్లు పంచాయతీ అధికారులకు తెలియజేసినా స్పందించడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. పశువులను చెరువులోకి వదులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తాగునీటిని అందించాలి : సువ్వారి శ్రీనివాసరావు

మా ఊరు శివారు గ్రామం కావడంతో పంట కాలువ నుండి తాగునీరు మా ప్రాంతానికి వచ్చి చాలా కాలమైంది. ప్రతిసారి బుడమేరు నుండి వచ్చే మురుగునీటితో మంచినీటి చెరువును నింపుతున్నారు. అధికారులు ఈసారైనా స్పందించి మా చెరువులకు తాగునీరు అందించాలి.

తాగునీటి చెరువులో పశువులు

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి : అయ్యప్పరాజు

వేసవి దృష్ట్యా అధికారులు తాగునీటి చెరువులపై ప్రత్యేక దృష్టి సారించాలి. పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది గ్రామంలో మంచినీటి చెరువు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. తాగునీటి చెరువులో పశువుల్ని వదిలేసి స్నానాలు చేయడం వంటివి అరికట్టాలి. అలా చేసిన వారిపై జరిమానాలు విధించాలి.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో ఆర్యవైశ్యులు ముందుంటారని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సన్నిధి నాగ సాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన మోపిదేవి బాధిత కుటుంబాలకు మోపిదేవి రామకృష్ణ గ్రాండ్ అధినేత చల్లపల్లి మారుతిరామ్ ట్రేడర్స్ వ్యవస్థాపకులు మొగలేశ్వర గుప్తా అండగా నిలవడం అభినందనీయమన్నారు. మంగళవారం రామకృష్ణ గ్రాండ్ ప్రాంగణంలో నాలుగు బాధిత కుటుంబాలకు ఒక నెల రోజులకు సరిపడా 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు మారిశెట్టి శివప్రసాద్, జిల్లా చీఫ్ ఇంచార్జ్ పులివర్తి నటరాజ్ శేఖర్, మోపిదేవి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వరదా భరత రవికుమార్, కార్యదర్శి విశ్వంశెట్టి పెదరాజ పాల్గొన్నారు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి మండలం కొత్తమాజేరులో పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. చలివేంద్రాన్ని సర్పంచ్ భర్త కల్లేపల్లి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. పంచాయతీ గుమస్తా పరంధామయ్య స్థానికులు పాల్గొన్నారు.

మిద్దె తోటల పెంపకంతో పోషకాహారం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: విశ్రాంత ఉపాధ్యాయులు, గృహిణులు, ఔత్సాహికులు తమ నివాస గృహ పరిసరాల్లో పెరటి, మిద్దె తోటలు పెంచడం ద్వారా సహజమైన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల సమన్వయకర్త డాక్టర్ డి సుధారాణి పేర్కొన్నారు. మంగళవారం ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల విద్యార్థులు మోపిదేవి గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాటశాలలో, రావివారిపాలెం గ్రామాలలో మహిళలకు, విద్యార్థులకు పోషణ పక్వాడ కార్యక్రమం గురించి అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి.కృష్ణవేణి పెరటి తోటల పెంపకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సస్యరక్షణ శాస్త్రవేత్త డా.కె.రేవతి, సస్య పోషణ శాస్త్రవేత్త డా.యం.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులా సూరంపల్లి రోడ్డు

ప్రజాశక్తి-గన్నవరం: ముస్తాబాద్-సూరంపల్లి రోడ్డు చెత్త డంపింగ్ యార్డును తలపిస్తోంది. కుప్పలుగా చెత్త పారేయంతో వానలు పడి చెత్త కుళ్లిపోయి తీవ్ర దర్గంధం వెదజల్లుతోంది. సూరంపల్లి వెళ్తున్న వారు ఇబ్బందులకు గురవుతున్నారు. చెత్త డంపింగ్‌కు స్థలం కేటాయించకుంటే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని, డయేరియా వంటి రోగాలు వస్తాయంటున్నారు. నిజం చెప్పాలంటే గ్రామంలో ఎటు చూసినా చెత్తా, చెదారమే కనిపిస్తోంది. కోట్ల రూపాయలు ఖర్చులు పెడుతున్న పంచాయతీ ఈ చెత్త సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదనే వాదనుంది. ఇక మురుగు కాల్వల్లో నీరు పారడం లేదు. దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు ఉదతి చెందడంతో జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. పిల్లలు అంటు రోగాల బారిన పడుతున్నారు. పారిశుద్యం అధ్వాన్నంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. మురుగుతో నానా అగచాట్లు పడుతున్నారు. దళితవాడ, దక్షిణ బజార్, ముస్లింపేట, ఏరియాల్లోని డ్రైనేజీలు చెత్తతో నిండిపోయాయి. మురుగు నీరంతా రోడ్డుపైకి వస్తుందని జనాలు చెప్పారు. ఇళ్లలో వాడిన నీరంతా కాల్వలోకి వచ్చి పారకుండా నిలిచిపోతుంది. రోజుల తరబడి నిల్వ ఉండటంతో నీరంతా రంగుమాని దుర్వాసన వస్తుందని, రోడ్డులో ఎక్కడపడితే అక్కడ చెత్త పారేస్తున్నారు. చెత్త వేయోద్దని అధికా రులు చెబుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఏదేమైనా అభివద్ధి పనులు జరగడం లేదు. పారిశుద్ధమైనా పటిష్టం చేయడం లేదని జనాలు విమర్శిస్తున్నారు. వేల జనాభా ఉన్నా సమస్యలు పరిష్కారం కావడం లేదు. మండలంలోని కేసరపల్లి, గన్నవరం, బుద్దవరం పంచాయతీల్లో చెత్త సమస్యతో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాల్వలు శుభ్ర చేయడం లేదు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రీ సర్వే వాలిడేషన్ వర్క్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలోని ముచ్చనపల్లి గ్రామంలో రీసర్వే వాలిడేషన్ వర్క్‌లో వచ్చిన భూ విస్తీర్ణ సమస్యలను మళ్ళీ రీ..సర్వే చేస్తూ సమస్యలను పరిష్కరించే టీంలు పనిచేస్తున్నాయి. రైతులతో ముఖాముఖి చేసి వారిని రీ సర్వే వర్క్ తప్పులు లేకుండా ఉండేలా ముఖాముఖి మాట్లాడి రీసర్వే టీమ్‌కి పూర్తిగా సహకరించాలని రైతులను తహాశీల్దార్ జె.సుశీలా దేవి కోరారు. రీ సర్వే డి.టి.విజయభాస్కర్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, విఆర్‌ఒలు విజయకుమార్, జానీ, నాగజ్యోతి,నీలయ్య, ఇమ్మానియేలు రైతులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల రథోత్సవం

ప్రజాశక్తి - గంపలగూడెం : టౌన్ పరిధిలో ఉన్న సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి రథోత్సవం వైభవంగా జరిగింది. నూతన దంపతులైన సీతారాముల ఉత్సవ విగ్రహాలను చూడముచ్చటగా అలంకరించి, ప్రత్యేక రథంలో ఉంచారు. అనంతరం పురవీధుల్లో దర్శనమిచ్చారు. ఐదో రోజైన మంగళవారం శ్రీ స్వామి వారికి అర్చకులు దేవయాజన శ్రీధరాచార్యులు, రామాచార్యుల ఆధ్వర్యంలో చూర్ణోత్సవం, వసంతోత్సవం, కోట్నాలు, శ్రీ చక్ర స్నానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధ్వజ అవరోహణ, పూర్ణాహుతి ద్వాదశ ప్రదక్షణ, కార్యక్రమాలు జరిగిన ఈ సందర్భంలో యాత్రికులు పాల్గొన్నారు.

బెట్టింగ్ వివాదం

ప్రజాశక్తి - తిరువూరు : బెట్టింగ్ విషయంలో ఏర్పడిన వివాదంలో ఒకరిపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని మంగళవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. తిరువూరు మునకుళ్ళ రోడ్డు, వెళ్లంకి ఎస్టేట్‌లో గత ఆదివారం రాత్రి క్రికెట్ బెట్టింగ్ విషయంలో గంగా మహేష్ మద్యం మత్తులో గొడవపడి కర్రీ నరేష్‌ను గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహేష్‌పై కేసు నమోదుచేసి స్థానిక కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఈ నెల 22 వరకు రిమాండ్ విధించగా నూజివీడు జైలుకు తరలించినట్లు ఎస్ఐ చెప్పారు.

అన్నప్రసాద వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని డిపో సెంటర్‌లో గల లేటు యద్దనపూడి విశ్వేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా వారి కుమారుడు యద్దనపూడి రాకేష్ వితరణతో మంగళవారం పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ అన్న ప్రసాదాన కార్యక్రమాన్ని ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైనేని రాధాకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న ఎంఎల్ఎ శ్రీరాం తదితరులు

అప్పుల పేరుతో ఎన్నికల హామీలను ఎగ్గొట్టొద్దు: ఐఎఫ్‌టియు

విజయవాడ : ఎన్నికల సమయంలో టిడిపి జనసేన కూటమిగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని 176 హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి మోసం చేయడం క్రిందకి వస్తుందని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రసాద్ పేర్కొన్నారు. ఆటో మోటార్ కార్మికులకు ఎన్నికల సమయంలో టిడిపి కూటమి నాయకులు ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ ఇప్టూ అనుబంధ ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని జగన్ ప్రభుత్వం సొంత వాహనం ఉన్న డ్రైవర్ కు పదివేల రూపాయలు ఇస్తే తాము ప్రతి డ్రైవర్ కు 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పారన్నారు అంతేకాకుండా జగన్ ప్రభుత్వంలో తీసుకుని వచ్చిన పెనాల్టీల జీవో 21ని రద్దు చేస్తామని కూడా వారి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారానికి వచ్చి పది నెలలు దాటిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడం ఆయన తప్పు పట్టారు. ప్రజల తిరుగుబాటు రాకముందే రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలను అమలు

చేయాలని డిమాండ్ చేశారు. ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు దాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ హామీల అమలు చేయకపోగా ఆటో కార్మికుల పొట్టలు కొట్టేందుకు ఓలా ఉబర్ ర్యాపిడో సంస్థలను ప్రోత్సహిస్తూ వాటితో ఒప్పందాలు చేసుకుంటున్నదని ఆరోపించారు. ఈ ధర్నాలో ఇఫ్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పోలారి, జిల్లా అధ్యక్షులు ముని శంకర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ పెద్దిరాజు, నాయకులు డి.శ్రీధర్, పి.రమణ, రఫీ, వై.అప్పారావు, వలి, ఏ.సూరిబాబు సిహెచ్ యాదగిరి తదితరులు నాయకత్వం వహించారు. నగరంలోని పలు స్టాండ్ల నుండి పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు.

విద్యాసంస్థల వద్ద చెత్త డంపింగ్‌తో ఇక్కట్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎనికేపాడు విజయ ఇంజనీరింగ్ కళాశాల సమీప.లోని ఖాళీ స్థలంలో వ్యర్థాలను వేయడంతో పాటు అక్కడే నిప్పు పెట్టడంతో స్థానికులు, కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతం చుట్టుపక్కల కళాశాలలు, పాఠశాలలు, పలు కాలనీలు ఉండటంతో చెత్త వేయడంతో పాటు నిప్పు పెట్టడం వలన పొగ, వాసన తో అటు విద్యార్థులు, స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు కూడా ఇక్కడే అదేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. వాసన పీల్చడం వలన అనేక రకాలైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీనిపై స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్ళిన పట్టించుకోవడం లేదని అంటున్నారు. తమ సమస్యను గుర్తించి వెంటనే తమ

చెత్త తగలబెడుతున్న దృశ్యం

ఇబ్బందుల నుండి కాపాడాలని స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఆశావర్కర్ల విస్తృత సమావేశం

ప్రజాశక్తి - విస్సన్నపేట : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జరిగే మేడే వేడుకల్లో ఆశావర్కర్లంతా పాల్గొని జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల కోరారు. ఆశ వర్కర్స్ యూనియన్ తెల్లదేవరపల్లి పిహెచ్‌సి, విస్తృత స్థాయి సమావేశం, తెల్లదేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జయశ్రీ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేలా మార్పులు చేయడాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మికుల కోసమే ప్రజల కోసమే పని చేస్తున్నామని చెప్తున్న ప్రభుత్వాలు, అందరకు విరుద్ధంగా తన విధానాలను

అధ్యక్ష కార్యదర్శులు జయశ్రీ, చిలకమ్మ

కొనసాగిస్తే ఆ ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. వీటిని వ్యతిరేకిస్తూ మే 20న దేశ వ్యాప్త సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు, స్వతంత్ర సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో ఆశా వర్కర్లందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమావేశంలో నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా జయ శ్రీ చిలకమ్మ, ఉపాధ్యక్షులుగా కల్పన, సహాయ కార్యదర్శిగా స్వరూప, కోశాధికారిగా రాణి, కమిటీ సభ్యులుగా బి.త్రివేణి .సుధా. దుర్గా సరస్వతి, జ్యోతి, చిన్నమ్మ, సుహాసిని, ప్రమీల తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా

జగ్గయ్యపేటలో మాట్లాడుతున్న జి.నితిన్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ లక్ష్మీ భార్గవి, ఎసిడిపిఒ నాగమణి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి జి.నితిన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఒ లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ ఈ నెల 8 నుండి 22వ తేదీ వరకు పోషణ పక్షోత్సవాలు ప్రతి గ్రామంలో జరగాలని అలాగే ఈ సంవత్సరానికి సంబంధించి ఇచ్చిన నాలుగు అంశాలపై వెయ్యి రోజుల సంరక్షణ, లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ ఫాషన్ ట్రాకర్‌లో సీ మామ్ మాడ్యూల్, పిల్లల్లో వచ్చే ఒబెసిటీపై తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై గ్రామాల్లో విస్తృతమైన అవగాహన కలిగించాలని అంగన్వాడీ కార్యకర్తలకు తెలిపారు. ఎంపిడిఒ నితిన్ మాట్లాడుతూ సాంప్రదాయ వంటలు, టెక్నాలజీని ఉపయోగించుకొని అంగన్వాడీ కేంద్రాల్లో గల లబ్ధిదారుల్లో పౌష్టికాహారం ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించాలని అంగన్వాడీ వర్కర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఆదేశాల మేరకు ఈలప్రోలు సెక్టార్ పరిధిలోని 24 అంగన్వాడీ కేంద్రాలలో పోషన్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ జీ రమాదేవి మాట్లాడారు. పోషణ పక్షోత్సవాల్లో గర్భిణులు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలు తీసుకోవలసిన ఆహారం, జాగ్రత్తలు, పిల్లల్లో ఊబకాయం తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం, గ్రామస్తులను ఈ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేస్తూ వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కే హేమ లత, అంగన్వాడీ హెల్పర్ మరియమ్మ గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

నేడు ప్రజాదర్బార్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణ పరిధిలో గల 31 వార్డులకు సంబంధించి ఈ నెల 9న ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావు మంగళవారం తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ పక్కన గల ఉక్కు కళా వేదికలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలకు వివిధ ప్రభుత్వ డిపార్ట్‌మెంట్‌ల నుండి పరిష్కారం కావలసిన సమస్యలకు సంబంధించిన అర్జీలను జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్, జగ్గయ్యపేట పురపాలక సంఘ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర స్వీకరిస్తారని తెలిపారు. పట్టణవాసులు ఈ సదవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ రావు మంగళవారం తెలిపారు.

రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట సమీపంలోని రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని మృతదేహం తునాతునకలై చెల్లాచెదురుగా పడిఉన్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. మృతదేహ విడిభాగాలను సేకరించి పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ చుట్టుపక్కల స్టేషన్‌లలో రెండు, మూడు రోజులలో ఏమైనా మిస్సింగ్ కేసులు ఉంటే స్టేషన్ వారు బంధువులకు సమాచారం ఇవ్వాలని జీఆర్టీ రైల్వే పోలీసులు సూచించారు. మృతుని కుడి చేతి మీద అమ్మ, ప్రభాస్, సత్యం బాబు జబ్బ మీద ఆంజనేయ స్వామి ఫొటో పచ్చబొట్టు ఉందని తెలిపారు. ఏదైనా ఆచూకీ తెలిస్తే ఫోన్ : 9491736189 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని విజయవాడ రైల్వే పోలీసులు కోరారు.

ఆక్రమణలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని ప్రధాన వీధుల్లో రోడ్డుకిరువైపులా ఆక్రమణలు జరగటం వల్ల ట్రాఫిక్‌కి తీవ్ర అంతరాయం కలుగుతుందని ఈ సమస్యను పరిష్కరించాలని పట్టణానికి చెందిన సంకా వెంకట్రావు ఎంఎల్ఎకు వినతిపత్రం అందజేశారు. ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్యకు, జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాంకు వినతిపత్రం ఇచ్చారు. పట్టణం నుండి తెలంగాణాలోని ఏటి పట్టె ప్రాంతాలకు గతంలో ప్రతీ రోజు ఎపిఎస్ ఆర్‌టిసి బస్సు సర్వీస్‌లు ఉండేవని, రాష్ట్ర విభజన అనంతరం వాటిని నిలుపుదల చేశారని అన్నారు. తెలంగాణ యేటిపట్టే గ్రామాలకు జగ్గయ్యపేట నియోజకవర్గం వారికి సత్సంబంధాలు, వియ్యాలు, వ్యాపార సంబంధాలు ఉండి నిత్యం ప్రయాణికులతో ఆ సర్వీసులు నడుస్తుండేవి వాటిని జగ్గయ్యపేట డిపో రద్దు చేసిన తర్వాత ఆ రూట్‌లోని ప్రయాణికులు అద్దె వాహనాలు మాట్లాడుకొని వెళ్లే దుస్థితి మరియు ఆ ప్రాంత ప్రజలు కేవలం రవాణా సౌకర్యం లేక కోదాడ, హుజూరనగర్‌లకు వెళ్ళటం వల్ల కోదాడ అతి కొద్ది కాలంలోనే అన్ని వ్యాపార రంగాల్లో విశేషమైన అభివృద్ధి సాధించింది. ఈ ప్రభావం మన జగ్గయ్యపేట వ్యాపారస్తులు (చిల్లర దుకాణం, బంగారం దుకాణం, బట్టల షాపు, రియల్ ఎస్టేట్) సరైన వ్యాపారం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. జగ్గయ్యపేట ప్రజలకు, వ్యాపారస్తులకు మేలు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

చూసెయ్ జాగా... వేసెయ్ పాగా!

- ప్రభుత్వ స్థలాల ఆక్రమణ
- అద్దెలకు ఇస్తున్నా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-గన్నవరం: ప్రభుత్వ స్థలాన్ని యథేచ్ఛగా ఆక్రమించడంతో పాటు వ్యాపార దుకాణాలకు, యాడ్స్ ఏజెన్సీలకు అద్దెకు ఇస్తూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాడు ఓ వ్యక్తి. పలుకుబడి కలిగిన వాడినని, నన్ను ఎవరో ఏమి చేయలేరని అంటున్నాడు. జాతీయ రహదారి పక్కనే ఈ దురాక్రమణ జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే మాత్రం తాను టిడిపి నాయకుడి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఇతను చేసే హడావుడి చూసి అధికారులు కూడా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో సదరు అధికార పార్టీ వ్యక్తి ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఆక్రమించిన స్థలంలో షెడ్లు నిర్మాణం చేస్తూ చివరికి ఆర్అం డ్ బీ రహదారిని కూడా కబళించేస్తున్నాడు. వివరాలిలా ఉన్నాయి. కేసరపల్లిలో జాతీయ రహదారి, ఆర్అండ్ రోడ్డు మధ్యలో ఉన్న ప్రభుత్వ స్థలంలో శ్రీ వీరాంజనేయస్వామి, సాయిబాబా ఆలయాలను గతంలో మల్లంపాటి బాబూరావు నిర్మించారు. దేవాలయాలు కావడంతో అప్పట్లో అధికారులు కూడా ఈ ఆక్రమణల జోలికి రాలేదు. బాబూరావు మరణం తర్వాత టీడీపీ వ్యక్తి గుడి వ్యవహారాలను చూస్తున్నాడు. ఆక్ర మించిన ఆర్అండ్ బీ రహదారి స్థలంలో కొత్తగా ఆక్రమించిన స్థలంలో ఏర్పాటు చేసిన షెడ్డు, హెూర్డింగ్ షెడ్లు నిర్మించి టైర్ల దుకాణానికి అద్దెకు ఇవ్వడంతో పాటు మరో బడ్డీ కొట్టును ఏర్పాటు చేయిం చాడు.. అద్దెల పేరుతో దుకాణ దారుల నుంచి నెలకు రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నాడు. అంతే కాకుండా సదరు స్థలంలో ఏర్పాటు చేసిన భారీ హెూర్డింగ్కు సంబంధించి యాడ్స్ ఏజెన్సీ సంస్థ నుంచి ఏడాదికి రూ.3.70 లక్షలు వసూలు చేస్తున్నారని విశ్వసనీయ సమా చారం. ఈ అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ స్థలంలో ఉన్న యాడ్ హోర్డింగ్కు సంబంధించి లీజు డబ్బులను గ్రామ పంచాయతీకి జమ చేయాలని కొంత మంది గ్రామ స్తులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సొంత మనిషి నంటూ చెప్పుకుంటున్న ఆ వ్యక్తి తన అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు తీసుకోకుండా కట్టడి చేస్తున్నాడు. ఆక్రమణ నిర్మాణాల జోలికి వెళ్లవద్దని స్వయంగా ఎమ్మెల్యే ఆఫీస్ నుంచి ఒత్తిడి తెస్తున్నట్లు ఓ అధికారి చెబుతుండడం గమనార్హం. అవినీతి, అక్రమాలను ప్రోత్సహిం చనని పదేపదే చెబుతున్న ఎమ్మెల్యే ఇటువంటి వ్యక్తులను ఎందుకు వెనకేసుకొస్తున్నారని ఆ పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు.

ఫిర్యాదును పరిశీలిస్తున్నాం : ప్రసాద్, ఈఓ, కేసరపల్లి

అక్రమ కట్టడాలు చేస్తున్నట్లుగా గ్రామస్తుల నుంచి ఫిర్యాదు అందింది. దీనిపై విచారణ జరుపుతున్నాం. సదరు ఆక్రమణకు గురైన స్థలం ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో ఉంది. గతంలోనే సదరు స్థలం ఆక్రమణకు గురై ఆలయం నిర్మించారు. ఆలయం వెనుక వైపు టైర్ల దుకాణం, బడ్డీకొట్టును ఏర్పాటు చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ: పంచాయతీ పరిధిలోని కొత్తపేట వద్ద కృష్ణానదిలో ఆదివారం మోదమూడి గ్రామానికి చెందిన ముగ్గురు బాలురు కృష్ణానదిలో మునిగి మృతిచెందగా వారి కుటుంబాలను టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పరామర్శించారు. అనంతరం ఇటీవల ఆపరేషన్ చేసుకున్న మాజీ సర్పంచ్ మాచవరపు రాఘవులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు బండే రాఘవ, బచ్చు రఘునాథ, ప్రసాద్, బచ్చు మారుతి, మెరుగు సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ప్రకటన

IN THE COURT OF THE 3rd CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA.O.S No: 1222/2021

Between :-

UNION BANK OF INDIA, (E-ANDHRA BANK (RECENTLY THE ANDHRA BANK MERGED) WITH UNION BANK OF INDIA) VIJAYAWADA MAIN BRANCH, Rep by its ASST. GENRAL MANGER.

.........Plaintiff

AND

M/S Sri Raghavendra Cloth Stroes, proprietor, Nukala Naga Venkata Satyanarayana.....Defendant

To,

M/S Sri Raghavendra Cloth Stroes, proprietor, Nukala Naga Venkata Satyanarayana R/o D.No: 11-13-15,Sammeta vari street, Kothapet, Vijayawada, NTR District.

............Defendant

పై నెంబరు దావాలో వాది తనకు రావాలసిన బాకీ మొత్తంను రాబట్టు కొనుటకు ప్రతివాది అయిన మీ పై దావా దాఖలా చేసియున్నారు. సదరు ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు వారు నోటీసులు పంపిన తీసుకొనకుండా త్రిప్పిపంపిన కారణంగా మీ హజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.25-04-2025న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 25-04-2025

ఇట్లు:- హూరున్నాసా బేగం

న్యాయవాది

విజయవాడ-1. ఫోన్ :9848471048

పది నెలల్లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు

కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి సుభాష్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలల కాలంలో ఎనిమిది లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. మంగళవారం మచిలీపట్నం పార్లమెంటు కార్యాలయంలో పార్లమెంటు పార్టీ అధ్యక్షులు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం సుభాష్ పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు కోట్ల మంది జనాభా ఉంటే కోటి మంది టిడిపి సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ టిడిపి అన్నారు. వీరందరికీ త్వరలో సభ్యత్వం నమోదు కార్డులు అందించనున్నామని చెప్పారు. రానున్న మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో పది లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రంగాలలో దూసుకుపోతున్న తరుణంలో ప్రతిపక్షం దిక్కు తోచని పరిస్థితిలో ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కష్టబడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుందన్నారు. పని చేసిన కార్యకర్తలు, నాయకులకే పదవులు లభిస్తాయన్నారు. ప్రభుత్వ పథకాలు, చేస్తున్న మంచిని గ్రామస్థాయిలో తీసుకెళ్లే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. కుటుంబ సాధికార సారథులు, గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలు, జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీల ఏర్పాటుపై దష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, వర్లకుమార్ రాజా, కాగిత కృష్ణప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్చార్జి మంత్రి సుభాష్

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలం కూచిపూడి ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్లో నిర్వహించిన చలివేంద్రంలో మంగళవారం మజ్జిగ పంపిణీ చేశారు. కొత్త సత్యనారాయణమూర్తి దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడు అచ్యుత జయ కిషోర్, తేజశ్రీ (హైదరాబాద్) దంపతులు మజ్జిగ పంపిణీకి సహకరించారు. వీరికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారు ధన్యవాదాలు తెలిపారు.

కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మహిళల అభివద్ధి టిడిపి లక్ష్యం అని మండల టిడిపి అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ అన్నారు. మండలంలోని పెనమకూరు సచివాలయం వద్ద కుట్టు శిక్షణ కేంద్రాన్ని మండల టిడిపి అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. మహిళల స్వావలంబన, మహిళా సాధికారత దిశగా టిడిపి ప్రభుత్వం అడుగులు వేస్తుందని అందులో భాగంగా మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్ ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. 90 రోజుల శిక్షణతో పాటు, సర్టిఫికెట్, కుట్టు మిషన్ ఉచితంగా ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్కీములో మండలంలోని ఓసి, బిసి కులాలకు చెందిన 140 మంది మహిళలు అప్లికేషన్ లో పెట్టుకున్నారని వీరికి 90 రోజులు పాటు శిక్షణ ఇవ్వడానికి ఈ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-మొవ్వ: తడి పొడి చెత్తను పూర్తిస్థాయిలో వేరుపరిచి ఇచ్చే విధంగా ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన మొవ్వ మండలంలోని గూడపాడు, పెద్దపూడి గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. తొలుత ఆయన గూడపాడు గ్రామంలో తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించే విధానాన్ని స్వయంగా పరిశీలించడంతోపాటు గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ చెత్త నిర్వహణను పరిశీలించి సక్రమంగా నిర్వహిస్తున్న పని పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గూడపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి చెత్తను ఎలా వేరు చేస్తున్నారని కలెక్టర్ పరిశీలించారు. కొంతవరకు చెత్తను బాగానే విభజించి ఇస్తున్నప్పటికీ కొంతమంది రెండూ కలిపే ఇచ్చేస్తున్నారని, తడి పొడి చెత్తను పూర్తిస్థాయిలో వేరుచేసి ఇవ్వాలని ఇంటి యజమానులకు సూచించారు. అనంతరం ఆయన పెద్దపూడి గ్రామంలో ప్రధాన రహదారి వెంబడి ఆర్ సి సి పైపులతో నూతనంగా నిర్మించిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. పని పట్ల సంతప్తి వ్యక్తం చేస్తూ, పనిని ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేసి నిర్వహిస్తున్న ఆ గ్రామ సర్పంచ్ పి రజిని, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి శివరామ కష్ణ ప్రసాద్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి బహుమతి అందించారు. మొవ్వ మండల అభివద్ధి అధికారిణి జే విమాదేవి, గూడపాడు గ్రామ సర్పంచ్ టి ఉగాది లక్ష్మి, ఇతర అధికారులు, పారిశుధ్య నిర్వహణ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

పెరిగిన చికెన్ ధరలు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం పట్టణంలో కోడి మాంసం ధరలు అమాంతం పెరిగాయి. 20 రోజుల క్రితం రూ.150 పైన ఉన్న ధర వారం రోజుల నుంచి క్రమేపీ పెరిగిపోతుంది. ప్రస్తుతం స్కిన్ లెస్ రూ.270, విత్ స్కిన్ కిలో రూ. 250కు వచ్చింది. గన్నవరం మార్కెట్లో 30 చికెన్ దుకాణాలు ఉన్నాయి. ధరల పెరుగుదల ప్రభావం కొనుగోలుపై పడింది. వాటిల్లో వ్యాపారాలు తగ్గడంతో ఉపాధి తగ్గుతుందని వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఎండలు పెరగడంతో చికెన్ కొనుగోలు బాగా పడిపోయిందని వ్యాపారులు తెలిపారు. రెండు నెలలు క్రితం కిలో స్కిన్ లెస్ చికెన్ రూ.300 పైగా పలికింది. దీంతో సామాన్యులు చికెన్ తినాలంటే జంకే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం మళ్లీ ధర బాగా పెరగడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు చికెన్ జోలికి పోవడం లేదు. కోళ్లకు రోగాలు వస్తున్నాయనే ప్రచారం కూడా వ్యాపారంపై పడింది. కోడిగుడ్డు ధరలూ పది రోజులుగా పెరగడం మొదలైంది. వంద కోడిగుడ్లు ఫిబ్రవరిలో రూ.555 ఉండగా మార్చిలో 580 ధర పలికింది. ప్రస్తుతం వ్యాపారులు ఒకటి రూ.6 నుంచి అమ్ముతున్నారు.

నేడు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంకర్స్ సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎం మరియాదేవి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఉదయం పది గంటలకు మండలంలోని అశ్వరావు పాలెం, దక్షిణ చిరువోలు, లంక, మోదుమూడి, పులిగడ్డ, రామచంద్రపురం, రామకోటిపురం, వేకనూరు, తుంగల వారిపాలెం, ఎడ్లలంక లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థులు ఆధార్, రేషన్, కుల ధ్రువీకరణ పత్రము, బ్యాంకు ఎకౌంటు, పాన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ ఒరిజినల్ తీసుకొని మండల పరిషత్ కార్యాలయంలో హాజరుకావాలని తెలిపారు.

మొక్కలను నీరు పోయాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల: జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా రోడ్డుకి ఇరువైపులా నాటిన మొక్కలను పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు. వేసవి కాలం నేపథ్యంలో అమీనాపురం, ముల్లపూడి, కృష్ణాపురం తదితర గ్రామాల్లో నాటిన మొక్కలకు నీరు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

10న పిబి సిద్ధార్థలో డేటా సైన్స్, ఎఐ న్యూరో టార్నెడో

విజయవాడ : డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సాంకేతిక సృజనను ప్రోత్సహించేందుకు ఈ నెల 10న విజయవాడ పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ విభాగం, ఇన్నోడే వోయెజర్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ సంయుక్తంగా సిద్ధార్థ ఆడిటోరియంలో న్యూరల్ టార్నెడో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఉదయం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, శాఖాధిపతి, కన్వీనర్ డాక్టర్ కొంపల్లి ఉదయశ్రీ, అధ్యాపకులు పాల్గొన్నారు. టెక్, నాన్ టెక్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, క్రియేటివ్ ఫోటోగ్రఫీ, రీల్ మేకింగ్, షార్ట్ ఫిలిం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ఇస్తామన్నారు. రేపటి కార్యక్రమంలో హెచ్.సి.ఎల్. సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఆచార్య వి.రామకృష్ణ, ఎ.ఐ.ఎం.ఈ.ఆర్.ఎస్. డైరెక్టర్ డి.సాయిసతీష్ అతిథులుగా పాల్గొంటారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఐద్వా నాయకులు

చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని శిక్షించాలి : ఐద్వా

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలో ఆరేళ్ల చిన్నారిపై ఆగాయిత్యం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు కథనం ప్రకారం కొండపల్లి ఖిల్లా రోడ్డులో నివసిస్తున్న ఓ కుటుంబం కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే కూలి పని నిమిత్తం దంపతులిద్దరూ ఆదివారం తమ ఆరేళ్ల బాలికను ఇంటి దగ్గరే వదిలి పనికి వెళ్ళగా ఇంటి పక్కనే ఉండే ఓ వ్యక్తి (43) ఆ చిన్నారిని ఆడిస్తున్నట్లుగా ఇంట్లోకి తీసుకెళ్లి చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ సమయంలో చిన్నారి వేసిన కేకలు చుట్టుపక్కల వారు గమనించి అతనిని పోలీసులుకు అప్పగించగా పోక్సోకేసు నమోదు చేశారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విషయాన్ని బయటకు తెలియకుండా గోప్యంగా ఉంచటంపై కేసు పట్ల పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. బాధిత కుటుంబాన్ని సిపిఎం, ఐద్వా నాయకులు, కొండపల్లి మున్సిపల్ టౌన్ కమిటీ సభ్యులు ఎస్‌కె భాష, లింగాల పార్వతి బాధిత చిన్నారి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. జరిగిన సంఘటన గురించి పాప తల్లి నుండి వివరాలు సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దారుణానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ప్రభుత్వాలు మహిళా చట్టాల్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరారు.

పిబి సిద్ధార్థలో ఘనంగా 'ఇకాన్'

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అమెరికాతోపాటు ప్రపంచదేశాలు డొనాల్డ్ ట్రంప్ విధానాలను ఎందుకు వ్యతిరేకిస్తున్నాయో విశ్లేషించడం ఆర్థికవేత్తల బాధ్యత అని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్థికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం.మధుబాబు అన్నారు. మంగళవారం విజయవాడలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆర్థికశాస్త్ర విభాగం, స్టూడెంట్స్ ఆఫ్ ఎకనామిక్స్ అసోసియేషన్ సంయుక్తంగా సెమినార్ హాలులో నిర్వహించిన 'ఇకాన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బంగారంధర పెరుగుతూ పోతోందని, బులియన్ మార్కెట్ పై ఆర్థికశాస్త్ర విద్యార్థులు అధ్యయనం చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రసిద్ధ సంస్థల్లో ఆర్థికశాస్త్రం అభ్యసించాలని, నైపుణ్యాలు పెంపొందించుకుంటే ఆర్థికశాస్త్ర విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. డిగ్రీ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు 2015 నుండి ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొంటూ వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఆయన

సెమినార్‌లో విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, ఇంటర్నల్ క్వాలిటీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్, కన్వీనర్ డాక్టర్ సిహెచ్.వి.రోహిణి కుసుమ, అధ్యాపకులు డా.సూర్యప్రకాశరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎఐ డ్రోన్ రోబో ఫెస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆర్టిషియల్ ఇంటెలిజెన్స్‌తో పాటు క్వాంటమ్ కంప్యూటింగ్‌పై కూడా విద్యార్థులు దృష్టి పెట్టాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సూచించారు. గురునానక్ రోడ్డులోని డాన్ బాస్కో సిబిఎస్ఇ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎఐ డ్రోన్ రోబో ఫెస్ట్‌ను మంగళవారం ఎంపి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కలిసి ప్రారంభించారు. వీరికి స్కూల్ విద్యార్థులు, యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. స్కూల్ ఆవరణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వాటి విశేషాలు, వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఈ ఫెస్ట్‌లో దాదాపు 60 ప్రాజెక్టులు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎఐ టూల్స్ వాడుకుని చక్కగా రకరకాల రోబోట్స్‌తో పాటు డ్రోన్స్ ఉపయోగించి ప్రాజెక్టులు చేసిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు క్వాంటమ్ కంప్యూటింగ్‌పై అవగాహన కల్పించేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. నిత్య జీవితంలో ఆర్టిఫిషియల్

ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్నత్న ఎంపి, ఎంఎల్ఎ కేశినేని, గద్దె

ఇంటలిజెన్స్ అవసరం బాగా పెరిగిందన్నారు. డ్రోన్స్ వ్యవసాయ రంగంలో, డిఫెన్స్ రంగంలో కూడా వినియోగిస్తున్నారన్నారు. డ్రోన్స్, ఆర్టిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించని రంగం లేదన్నారు.

పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గ్యాస్ సిలిండర్‌పై రూ.50 కేంద్ర ప్రభుత్వం పెంచిన పెంపుదలను ఉపసంహరించాలని కోరుతూ సిపిఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వన్‌టౌన్ శంకర్ కేఫ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ ఎన్డీఏ ముఖ్య భాగస్వామిగా ఉన్న టిడిపి జనసేన కూటమి ఈ పెంపుదలను భరించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. ఉచిత గ్యాస్ పేరుతో కొందరికి ఇచ్చి అందరిపై గ్యాస్ సిలిండర్‌కు రూ.50లు చొప్పున వడ్డింపులు సరికాదన్నారు. కరెంటు ఛార్జీలు, పాలధరల భారాలతో ఉన్న సామాన్యులకు ఈ గ్యాస్ బండ ధరలు మరింత భారమవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఆదిలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు ఇవి

ధర్నా చేస్తున్న దృశ్యం

నారాయణ. నగర కమిటీ సభ్యులు జి.వెంకట్రావు, వి.సాములు. సిహెచ్.దాసు గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

లౌకిక సమానత్వ హక్కులను పరిరక్షించాలి

విజయవాడ : భారత రాజ్యాంగంలో కల్పించబడిన లౌకిక సమానత్వ హక్కుల్ని పరిరక్షించాలని, దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ముస్లిం మైనారిటీల త్యాగాలు మరుగున పడేశారని సాహితీ స్రవంతి కార్యదర్శి వరప్రసాద్ అన్నారు. 13న నగరంలో జరగనున్న సమైక్యతా శంఖారావంలో సాహితీవేత్తలు, కళాకారులు భాగస్వామ్యం కావాలని కోరారు. సాహితి సాంస్కృతిక సంఘాల సమావేశం స్థానిక ఎంబి భవనంలో జరిగింది. రాజ్యసభ సభ్యులు కవి అయిన ఇమ్రాన్ ప్రతాప్, పౌర హక్కుల నాయకులు హరగోపాల్, సుప్రీం కోర్టు న్యాయవాది

కార్యక్రమంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వరప్రసాద్, తదితరులు

ప్రశాంత్ భూషణ్ హాజరు కానున్నారని అన్నారు. మైనారిటీ హక్కుల పరిరక్షణ వేదిక ప్రతినిధి షఫీ అహ్మద్ అధ్యక్షత వహించగా అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరి అజయ్ కుమార్ ప్రజానాట్యమండలి కార్యదర్శి అప్పన్న, అరసవల్లి కష్ణ (విరసం) అరసం అరుణకుమార్, గుండు నారాయణ (జాషువా సాంస్కృతిక వేదిక) మందరపు హైమవతి, బి ఆంజనేయ రాజు (ఎక్సరే)తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు.

వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలం కొండపర్వ గ్రామంలో ఉపాధి హామీ పనులపై మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళ్యాణ్ మాట్లాడుతూ జిల్లాలో 72 కోట్లు ఉపాధి హామీ బకాయిలు ఉన్నాయని మండలంలో నాలుగు కోట్లు మార్చి నాటికి బకాయిలు ఉన్నాయని ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూలీలకు గత 11 వారాలుగా ఉపాధి డబ్బులు చెల్లించకపోవడం చాలా దుర్మార్గమని ఉపాధి కార్మికులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ఉపాధి కార్మికులకు వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని ఉపాధి ప్రాంతంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి.నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు పానెం ఆనందరావు, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు ఉపాధి హామీ కూలీలు, మేట్లు పాల్గొన్నారు.

కృష్ణా మిల్క్ యూనియన్‌పై ప్రమీల ఆరోపణలు అవాస్తవం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, కొందరు ఉద్యోగులపై కొడాలి ప్రమీల అనే మహిళ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆమె ఎప్పుడూ తమ సంస్థలో పనిచేయలేదని కృష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు చెప్పారు. మంగళవారం పాల ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడాలి ప్రమీల యూనియన్ చైర్మన్‌తో పాటు కొంతమంది ఉద్యోగుల పేర్లు ప్రస్తావించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.

నేడు గద్దె సరస్వతి సంస్మరణ సభ

ప్రజాశక్తి - భవానీ పురం : కంచికచర్ల మాజీ సర్పంచ్ గద్దే సరస్వతి సంస్మరణ కార్యక్రమం ఈనెల 9వ తేదీన ఉదయం 11:30 గంటలకు కంచికచర్ల లోని ఆఫీసర్స్ క్లబ్ లో జరుగుతుందని ఆమె కుమారుడు , భవాని గ్యాస్, భారత్ గ్యాస్ అధినేత గద్దె శ్రీహరిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంచికచర్ల అభివృద్ధికి తమ తల్లి సరస్వతి ఎంతో కృషి చేశారని ఆయన వివరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.